తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
03 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :




## వృద్ధురాలిని నమ్మించి మోసం

**నిందితుడి అరెస్ట్, తులం బంగారం స్వాధీనం**
**కామారెడ్డి పట్టణ పోలీసులు మెరుపు దర్యాప్తు**
**రెండు రోజులలో నేరస్తుడి అరెస్ట్**
**వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** సహాయం చేస్తానని నమ్మించి, ఓ వృద్ధురాలిని మత్తులోకి దించి ఆమె మెడలోని బంగారు ఆభరణాన్ని అపహరించిన కేసులో నిందితుడిని కామారెడ్డి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన రూ. 25,000 విలువైన ఒక తులం బంగారు గుండ్లను మంగళసూత్రం పూసలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలు ఎలా ఉన్నాయి కామారెడ్డి పట్టణంలోని భరత్ రోడ్‌కు చెందిన బట్టు నర్సవ్వ 60 అనే వృద్ధురాలు కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. గత నెల 30న మధ్యాహ్నం సమయంలో ఆమె భూపుత్రమ్మ కళ్యాణ మండపం సమీపంలోని కల్లు దుకాణం వద్ద ఉండగా, నిందితుడు రత్లా రవి ఆమెతో మాటలు కలిపాడు. ఆమె సరిగా నడవలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన నిందితుడు, తానే స్వయంగా ఇంటి వద్ద దింపుతానని తన మోటారు సైకిల్‌పై నమ్మించి తీసుకెళ్లాడు.ఇంటికి వెళ్ళిన తర్వాత ఆమెకు మళ్ళీ కల్లు తాగించి, ఆమె మత్తులోకి వెళ్ళగానే మెడలోని ఒక తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని, ఆమెను కిందకు తోసివేసి పరారయ్యాడు. మరుసటి రోజు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి పట్టణ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సాంకేతిక పరిజ్ఞానం మేరకు నిందితుడు రవి గా గుర్తించి అతడు తాను లాక్కెళ్లిన బంగారం సొత్తును అమ్మడానికి తీసుకెళ్లుతుండగా సుబాష్ రోడ్డులో పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది. పేరు రత్లా రవి తండ్రి: చందర్, వయస్సు35 ఏళ్లు, నివాసం జమిని తండా, గాంధారి మండలం, కామారెడ్డిఅపరిచితులు మాట కలిపి సహాయం చేస్తామంటే నమ్మి వారి వాహనాలపై వెళ్లకండి.మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని.ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని పట్టరా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కేసును అతి తక్కువ సమయంలో ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించిన ఏఎస్ఐ రంగారావు, పిసిలు కమలాకర్, రాజు, సంపత్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## శంకరపట్నంలో సీఎం కప్ క్రీడా పోటీలు

○విశ్వవేదికలపై రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు
○సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

వార్తా 7వ పేజీలో

## పెద్దపల్లి పట్టణంలో ఎన్నికల ప్రచారం

○ కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి
○ మీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం
○ఎమ్మెల్యే సిహెచ్ విజయ విజయ రమణరావు



వార్తా 7వ పేజీలో

**సర్పంచ్ పదవి వ్యామోహంతో..**

### కన్న కూతురినే కడతేర్చిన
## కసాయి తండ్రి..

**జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**



వార్తా మెయిన్ పేజీలో

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ రామ్ రెడ్డి

❑ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు..

**గోదావరిఖని జనంసాక్షి:** గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి జిల్లా డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారంకి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సస్పెక్ట్ షీట్స్ వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతం గా నిర్వహించేందుకు పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు, సలహాలు, సూచనలు జారీ చేశారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్, ప్రజా భద్రతకు ఎలాంటి అంతరాయం తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీసీపీ ఆదేశించారు.



రాజకీయ పార్టీల కార్యకలాపాలపై నిఘా పెంచి, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఓటర్లను భయపెట్టే లేదా ప్రలోభాలకు గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రచారం సమయంలో, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ రమేష్, మనోహర్, అనూష, ఉన్నారు.

## గుండారం సమ్మక్క, సారక్క హుండీ ఆదాయం రూ. 2,33,386



**మంథని, (జనంసాక్షి) :**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కాగా సోమవారం సమ్మక్క సారక్క హుండీల ఆదాయాలను లెక్కించారు. లెక్కింపు అనంతరం సమ్మక్క సారక్క హుండీ ఆదాయం రూ. 2,33,386 వచ్చినట్లు జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు, జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్, ఉప సర్పంచ్ అంబిరు రాజేందర్, జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ఉచిత మెగా వైద్య



**ముస్తాబాద్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో మార్వాడి సుదర్శన్ తల్లి మార్వాడి గంగవ్వ గారి జ్ఞాపకార్థంగా వారి చిన్న మనుమడు మార్వాడి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారి చేత నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత క్యాంపు నిర్వహించారు. ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. గంగవ్వ 75 వ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించి వృద్ధులకు మిఠాయిలు పంచిపెట్టారు. ప్రాథమిక పాఠశాల లో వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తామని మార్వాడి ఉదయ్ కుమారు ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే నా వంతు నేను కురిచేస్తా ఆర్థిక సాయం అందిస్తాను అని గ్రామ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జెఎసి చైర్మన్ బొత్త వెంకట మల్లయ్య , ముస్తాబాద్ గ్రామ సర్పంచి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ మైపాల్ రెడ్డి, సామాజిక సేవ కార్యకర్త కొండాపూర్ ఆపద బంధువుడు నాగలి దేవానందం, గంగారాజు, మార్వాడి సుదర్శన్ దంపతులు, మంద బాల్రెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మణ్, గంగవ్వ కుమార్తెలు అమృత,ఇంద్ర, ఈశ్వరి, లక్ష్మి, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు క్రైస్తవ పాస్టర్లు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**రుద్రంగి ఫిబ్రవరి 2 (జనం సాక్షి)** సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ... బిఆరెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని అలాంటి అరాచకాలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ,డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాస్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,ఎర్రం గంగనర్సయ్య,తర్రె పుట్కాపు మహిపాల్,ద్యావల రవి,అక్కినపెల్లి శ్రీనివాస్,ఎర్రం రాజలింగం, వార్డు సభ్యులు ఎర్రం అరవింద్,పున్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు సీఎం కప్ బాలుర పోటీలు:



**జనం సాక్షి రాయికల్:**అల్లీపూర్ గ్రామంలో రాయికల్ రూరల్ మండల స్థాయి సి ఎం కప్ బాలుర కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్,పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీ లలో పాల్గొన్న క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ పరిచయం చేసుకొనీ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు అన్ని రంగాలలో ముందు ఉంటారన్నారు.. ఈ పోటీలలో పిడి లు క్రిష్ణ ప్రసాద్, కోటేశ్వర్ రావు, రాజగోపాల్, సుజాత, ప్రతాప్, గంగాధర్, రాజ్కుమార్, సుప్రియ లు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

### ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని, తెలంగాణ పై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు కనబడుతున్నదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు. మంథని నియోజకవర్గ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు సోమవారం కేంద్ర బడ్జెట్ పై స్పందించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, తమ మంత్రివర్గ బృందం స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఒక్క విన్నపాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకపోవడం దురదృష్టకరం అని అన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల కోసం తాము చేసిన విన్నపాన్ని తోసిపుచ్చి, ఇతర రాష్ట్రాలకు ప్రాధాన్యతనివ్వడం రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలో చేస్తున్న కృషిని కేంద్రం గుర్తించకపోవడం సరికాదన్నారు. ప్రాంతీయ రింగ్ రోడ్, మెట్రో రైలుదశ-2, గోదావరి-మూసి అనుసంధానం, రైలు కనెక్టివిటీ, విమానాశ్రయాలు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద నిబద్ధతలు వంటి ముఖ్యమైన ప్రాజెక్టులకు కేటాయింపులు లేకపోవడం సమాఖ్యవాదం యొక్క రాజ్యాంగ సమతుల్యతను దెబ్బతీయటమే నన్నారు. కేంద్ర ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించి, సహకార సమాఖ్యవాద విలువలను నిలబెట్టాలన్నారు. బిజెపి నుంచి 8 మంది ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురావకపోవడం దురదృష్టకరమన్నారు.

# నిరంతర ప్రజా సేవకు ప్రతిరూపం దేవనపల్లి

### ఐఎన్‌టీయూసీ నాయకులు



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** గత కొన్నేళ్లుగా దేవనపల్లి చక్రపాణి రామగుండం నియోజకవర్గంలోని 8వ కాలనిలో సామాజిక కార్యక్రమాల ద్వారా సుపరిచితులు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆదివారం రాత్రి ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి చక్రపాణిని శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఆయన చేస్తున్న నిస్వార్థ సేవలే నేడు ఆయన్ని ప్రజల మనిషిగా నిలబెట్టాయన్నారు. ప్రజల మద్దతు గెలుపు సంకేతాలు: సామాజిక కోణం, సేవా దృక్పథం కలిగిన వారు ప్రజా ప్రతినిధులుగా ఉంటే డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు భావిస్తున్నారన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే చక్రపాణిపట్ల 18వ డివిజన్ ప్రజలు సానుకూలంగా ఉన్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆయనకు లభిస్తున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజారిటీతో విజయం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి, సేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న చక్రపాణిని 18వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. ఆనంతరం ఐఎన్‌టియూసీ నాయకులు కలిసి ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రీజినల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్, డిప్యూటీ కార్యదర్శి నీరటిసాగర్, సీనియర్ ఐఎన్‌టీయూసీ నాయకుడు బుర్ర జగన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవికోసం కాదు... ప్రజల అవసరాల కోసం పోటీ చేస్తున్నా

## 16వ డివిజన్ అభ్యర్థి గడ్డం భాగ్యలక్ష్మి."తిరుపతి యాదవ్



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** పదవి కోసం కాదు... ప్రజల అవసరాల కోసం పోటీ చేస్తున్నానని 16వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం భాగ్యలక్ష్మి.తిరుపతి యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్‌లో గెలుపు కోసం ముమ్మరంగా ఇంటింట తిరుగుతూ ప్రచారం నిర్వహి స్తున్నారు. డివిజన్‌లో సమస్యలన్నింటిని స్థానిక ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని వారన్నారు. డివిజన్ ప్రజలు చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## గొర్రె తలతో దిష్టిబొమ్మ దానం చేయడంపై ఫిర్యాదు

**ముస్తాబాద్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో గొర్రె తలతో కూడిన దిష్టిబొమ్మను దహనం చేయడంపై ముస్తాబాద్ మండలానికి చెందిన గొల్ల కురుమ సంఘం నాయకులు మండిపడ్డారు. ఈ చర్య తమ కులవృత్తిని అవమాన పరిచినట్లు ఉందంటూ ఎస్సై గణేష్ కు ఫిర్యాదు చేశారు. వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు మండల కురుమ సంఘం నాయకులు నామాపూర్ ఉపసర్పంచ్ కొమురయ్య, శీల ప్రశాంతు, బాలరాజు, నాయకులు ఉన్నారు




## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో సర్పంచ్ కాసిపేట వెంకటమ్మ పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఈజీఎస్ కింద 20 లక్షల నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఉప్పట్ల గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనగామ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసిపేట బాపు, ఎరుకల ప్రవీణ్, కాసిపేట శ్రీనివాస్ కాసిపేట కుమార్ బడికల మనోజ్ ఇజ్జగిరి శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 14వ వార్డులో గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం

### కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. గతంలో తాము కౌన్సిలర్ గా ఈ వార్డు ప్రజలకు ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, మరొకసారి అవకాశం కల్పిస్తే 14వవార్డును అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను విస్మరించి పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని 2500 ఏ ఒక్క మహిళలకు ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మికి తు లం బంగారం ఇవ్వలేదని ఆటో డ్రైవర్లను బజార్ల పడవేశారని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని ఇవ్వలేదని, ఇంకా ఇలాంటి ఎన్నో మోసపూరిత హామీలతో గద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు కారు గుర్తు కు ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపిస్తే ప్రజాసేవ లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని ఓటర్లను అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే 14వవార్డు ప్రజలకు జీవితాంతంరుణపడి ఉంటానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ తెలిపారు. ఇంటింటా తిరిగి 14వ వార్డు ప్రజల సమస్యలను వృద్ధులను అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



ఎన్నికల ఇన్చార్జి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,రాణి రుద్రమదేవి

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** ఈ మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాణి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావే సమావేశానికి ముఖ్య అతిథిగా రానీ రుద్రమదేవి హాజరుకాగా జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాణి రుద్రమదేవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ, తామే అభివృద్ధి చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాలలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇస్తున్నవేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కౌన్సిలర్ అభ్యర్థి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులపై ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని తద్వారా గెలుపు సునాయాసం అవుతుందన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు పోటాపోటీ నెలకొందని అధిష్టానం ఎవరికైతే బీఫామ్ ఇస్తుందో వారు పోటీలో నిలబడాలని, అవకాశం రానివారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కోసం ప్రచారం నిర్వహించుటకు పార్టీ పార్టీ శ్రేణులను సిద్ధం చేసినట్లు తెలిపారు.అధైర్య పడకుండా ముందుకు పోతే విజయం బిజెపి దేనిని స్పష్టం చేశారు. జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను పిలిపిస్తామని బహిరంగ సభ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు భారతీయ జనతా పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ,మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి అశోక్ రావు ,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ ,మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు మీసా అర్జున్ రావు,జిల్లా ఇన్చార్జి రాజ మొగిలి గౌడ్, కాస గోని నిర్మల,రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ,కామణి రాజేంద్రప్రసాద్ ,ఎల్లంకి రాజన్న తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో విజయం సాధిస్తానని ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భాకం,సాయి కిరణ్ స్పష్టం చేశారు. సోమవారం ఆరవ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాకం సాయికిరణ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 00 యూనిట్ల ఫ్రీ కరెంటు గ్యాస్ సబ్సిడీతో పాటు రైతు భరోసా ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి పది లక్షలకు పెంపు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం లోని సుల్తానాబాద్ మున్సిపల్ను ఇప్పటికే 35 కోట్లతో అభివృద్ధి చేశారని ఇంకా రానున్న రెండు సంవత్సరాల కాలంలో సుల్తానాబాద్ మున్సిపల్ను సుందరంగా తీర్చిదిద్ది జిల్లాలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారని భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆరో వార్డు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస్,న్యా దేవేందర్,న్యాతరి దుర్గయ్య,ఆరెపల్లి కిరణ్,ఆరెపల్లి హేమన్ ,రాజు ,సోహన్ ,రాజ్ ,కోట రాకేష్ తో పాటు, 200 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలి

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. మంథని నియోజకవర్గంలోని కాటారంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. పట్టణ ప్రజలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, పది లక్షల ఆరోగ్యశ్రీ తో పాటు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తుందని తెలిపారు. సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ ప్రాంతాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## త్రాగు నీటి ఎద్దడి నివారించేందుకు సర్పంచులు

### కార్యదర్శులతో సమావేశం. ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** సోమవారం,మండల పరిషత్ కార్యాలయంలో త్రాగునీటి సమస్య, ఉపాధి హామీలు లేబర్ పెంపు, టాక్స్ కలెక్షన్ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలపై మండల పరిధిలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో దివ్యదర్శనరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సోమవారం నుండి 20 రోజులపాటు గ్రామాలలో ఇంటింటికి తిరిగి తాగునీటి సరఫరా నల్ల కనెక్షన్లు బోర్వెల్ రిపే ర్లు మొదల వివరాలు సేకరించుటకు రాబోయే వేసవి కాలంలో తాగునీటికి ఎ లాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇట్టి విషయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు గ్రామాలలో ఈ 20 రోజులపాటు పర్యటిస్తారని తెలిపారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 100 మందికి తప్పకుండా కూలీలు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని,ప్రణాళికలుసిద్ధం చేయాలని ఎంపీడీవో దివ్యదర్శనరావు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మిషన్ భగీరథ ఇంట్రా బల్క్ వాటర్ సప్లై సహాయ ఇంజనీర్లు పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవిని ఘనంగా సన్మానించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమని సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తో కలిసి బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు అభ్యర్థిగా తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా తిరిగి మంగళవారం ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా చొప్పరి అంజలి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 15వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు విద్య వైద్యం పారిశుద్ధ్యం వీధి దీపాలతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని, అభివృద్ధి లక్ష్యంగా 15వ వార్డులో పోటీ చేస్తున్నామని, 15వ వార్డు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే 15వ అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో ఇంటికి మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇంతవరకు ఒక్కరికి ఇవ్వలేదని, కళ్యాణలక్ష్మికి తులంబంగారం ఇస్తానని ఏ ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదన్నారు.ఇవ్వలేదని, సంక్షేమ పథకాలు కావాలంటే ప్రశ్నించే గొంతుకగా ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నైనా తనకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పురం రమణ తోపాటు 15వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సకాలంలో ఓ పాజిటివ్ రక్త కణాలు అందజేసిన ఓరుగంటి మల్లేష్ గుప్త



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మంజీర కు అత్యవసరంగా ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని యశోద వైద్యశాల వైద్యులు సూచించ దంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు తెలియజేయడంతో వెంటనే స్పందించి ఐవిఎఫ్ నాయకులు ఓరుగంటి మల్లేష్ సహకారంతో తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత ఓరుగంటి మల్లేష్ ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ఎంత దూరమైనా వెళ్తూ సొంత ఖర్చులతో సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రాణాలను కాపాడడం అభినందనీయమని, మానవత్వానికి మించిన మతం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తురగాలన్నారు.ఆపదలో ఉన్నవారికి సహాయంగా నిలువ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదాత మల్లేష్ కి అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలలో సరుకుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 02 ,(జనం సాక్షి)** నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ పుప్పల లక్ష్మి మహేష్, ఉప సర్పంచ్ రాపల్లి మహేష్ కు అంగన్వాడి టీచర్లు ఘనంగా స్వాగతం పలికారు.ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరం లోపు పిల్లలకు బాలమృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రా పెల్లి రవళి ప్రధానోపాధ్యాయులు తగుకుల రమేష్,, యువ నాయకుడు కోటి అరుణ్, అంగన్వాడీ టీచర్లు సుందరగిరి గంగామణి, వై సంజీవరాణి ,ఆశ కార్యకర్తలు రజిత, జ్యోతి అంగన్వాడి ఆయా గుండు శ్యామల, విమల, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు,

## మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత ఆపరేషన్



**సదాశివనగర్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**సదాశివ నగర్ మండలంలోని పద్మాజీ వాడి గ్రామం నుండి మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి బస్సు బయలుదేరడం జరిగింది. వివిధ రకాల ఆపరేషన చేపడుతున్నారు. కాబట్టి వీళ్లను తీసుకెళ్లడం జరిగింది. కంటి ఆపరేషన్, కణతులు ఆపరేషన్ వివిధ రకాల ఆపరేషన్స్ చేయడానికి ఉచితంగా మల్లారెడ్డి నారాయణ హైదరాబాద్ వారు ఇంటికి వచ్చి గ్రామం నుంచి తీసుకెళ్లడం జరిగింది. వీరందరికీ ఉచితంగా మందులు ఇచ్చి మళ్లీ ఉచితంగా బస్సు ద్రస్సు పైన తీసుకురావడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉప సర్పంచ్ నల్లవెల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## గొల్ల కురుమ జోలికొస్తే ఖబర్దార్ బిడ్డల్లారా



**ముస్తాబాద్ ఫిబ్రవరి 2( జనం సాక్షి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కొంతమంది బి ఆర్ఎస్ నాయకులు గొల్ల కురుమ కుల చిహ్నం అయినా గొర్రెపోతు తలకాయను దిష్టిబొమ్మకు తగిలించి నైతిక ఆనందం పొందుతూ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది ఈ దిష్టిబొమ్మ దహనం చేయడం మా అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. ఇలా చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్ చేయాలని గొల్ల కురుమ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు .ఈ కార్యక్రమం లో, నామపూర్ ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శి జంగిటి బాలరాజ్ యాదవ్, మాజీ కురుమ సంఘము యూత్ ప్రెసిడెంట్ శీల ప్రశాంత్, గొల్ల కురుమ నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.ఎం



**రామగిరి జనం సాక్షి :04**జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలనురామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ జనవరి నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.79 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.21 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 114 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 16.26 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 34 శాతం సాధించిందని, అదేవిధంగా 6.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.30 లక్షల టన్నులు అనగా 41 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.49 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింద న్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి, ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో నీ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లో టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయ లక్ష్మి అధ్యక్షతన విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మరియు ఇన్ఫోసిస్ సౌజన్యంతో ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశ నైపుణ్యాలను పెంచుకోవాలని ఇందుకోసం సద్వినియోగపరచుకో వాలని సూచించారు. టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులందరికీ ఇది చక్కటి అవకాశం అని, స్కిల్స్ ను ఇంప్రూవ్ చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మ్యాజిక్ బస్సు రిసోర్స్ పర్సన్స్ ప్రవీణ్ మరియు నరేష్ మాట్లాడుతు కృత్రిమ మేధస్సు జీవన నైపుణ్యాలు ( మరియు ఉపాధి నైపుణ్యాలపై అవగాహన కలిపించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి, డాక్టర్ ఆది విష్ణు, వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, జగన్నాథం దీపిక తదితరులు పాల్గొన్నారు

## బోయిన్ పల్లి మండలంలో రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ



**బోయిన పల్లి ఫిబ్రవరి 02 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లాబోయిన్ పల్లి మండలంలోని అర్హులైన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 31 మంది రైతులకు మొత్తం రూ.6,78,000 విలువైన వ్యవసాయ పరికరాలను చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగంతో రైతులకు పని తక్కువై, ఉత్పాదకత పెరుగుతుందని అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్ ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ అధికారి ప్రణీత, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కూస రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాబు, సర్పంచ్ లు జంగం అంజయ్య, ఏనుగుల కనకయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్..అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు

**గోదావరిఖని, జనంసాక్షి :**మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ఎన్ టి పి సి కాకతీయ కల్యాణ మండపంలో జిల్లా స్థాయిలో ప్రిసైడింగ్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం లో శిక్షకులు కేడం శ్రీనివాస్, ఎన్. రాజేందర్ రెడ్డి,కె.కృష్ణా రెడ్డి, జి.అంజన్ కుమార్ లు పి ఓ లు , ఎ పి ఓ లు పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన విధుల గురించి అవగాహన కల్పించారు. పి. ఓ లు , ఎ పి ఓ లుగా అంతర్గానీ, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి ,పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంపిక చేసారు. రామగుండం నగర పాలక సంస్థ నుండి 332 మంది ,పెద్దపల్లి మునిసిపల్ నుండి 89 మంది, ,మంథని మునిసిపల్ నుండి 31 మంది ,సుల్తానాబాద్ నుండి 36 మంది పి ఓ లుగా ఎంపిక కాగా ఉదయం పూట వారికి శిక్షణ ఇచ్చారు. అంతే మొత్తంలో ఉన్న అసిస్టెంట్ పి ఓ లకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు. మంథని ,పెద్దపల్లి,సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్ లు మనోహర్,వెంకటేష్,రమేష్, నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ . ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ . మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమనీ లో పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. పద్మజా రాణి శిక్షణా శిబిరాన్ని సందర్శించారు.



# యువత మత్తుకు దూరంగా ఉండాలి



### కల్వచర్ల గ్రామ సభ ముఖ్య అతిథి రామగిరి ఎస్ఐ శ్రీనివాస్

**రామగిరి జనం సాక్షి :05**కల్వచర్ల గ్రామంలో జరిగిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా వ్యవహరించిన రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనాల విషయంలో జాగ్రత్త వహించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించార ు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లకు దాతల సహాయం చేత ఏర్పాటు చేయిస్తున్నాం అని గ్రామ పంచాయతీ నిధులు ఉపయోగించ కూడదనే నేపథ్యంతో దాతల సహాయం రీత్యా పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని వెల్లడించారు సిసి కెమెరాల విరాళాలకై తమ స్టేషన్ లో గల ముగ్గురు కానిస్టేబుల్ లను సహాయ సహకారాల నిమిత్తం పంపిస్తామని గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు మరియు అత్యంత ప్రధానమైన సమస్య డ్రగ్స్(గంజాయి)వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుంది అని అవగాహన కల్పించారు .ఇందుకు సంబంధించిన సమాచారం గ్రామ ప్రజలు తప్పకుండా అందిస్తే మేము తగిన చర్యలు తీసుకుంటామని అందుకు సంబంధించిన శిక్ష మరియు పునరావాస కేంద్రానికి (రిహాబిటేషన్) పంపించి డ్రగ్స్(గంజాయి మరియు మాదక ద్రవ్యాలు) కి బానిస గా మారిన వాళ్ళ పట్ల తగు చర్యలు తీసుకోగలమని ఎస్ ఐ శ్రీనివాస్ వెల్లడించారు.కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ వారి అనుభవంలో సంవత్సరం చేయవలసిన పనిని ఒక్క నెలలో చేసి చూపించిన కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారదకు మారస్వామి గారికి మరియు పాలక వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమానికి రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, ఏ ఎస్ ఐ స్వామి,ఏ ఈ ఓ అరవింద్,జి పి ఓ తిరుపతమ్మ,ఏం ఎల్ హెచ్ పి దేవేందర్ రెడ్డి, ఏ ఎన్ ఎం తార,ఆశా వర్కర్లు,వి ఓ ఏ లు,విద్యుత్ శాఖ లైన్ మెన్ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఇంట్రా ఏ ఈ శృతి,మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు,వార్డు సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మను దహన చేయడం ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్ ఫిబ్రవరి02 (జనంసాక్షి)**నిన్న మల్లాపూర్ మండల కేంద్రంలోలో సి ఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. టిఆర్ఎస్ మీరు అలాంటి తప్పు చేయకుంటే మీరు చట్టం ముందుకు వెళ్లి న్యాయం కోసం పోరాడాలి కానీ సీఎం దిష్టిబొమ్మ దానం చేయడం సరికాదు గవర్నమెంట్ కేసీఆర్ కు సిట్అధికారులు విచారణ చేస్తూ ఉంటే టిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి కేసీఆర్ ను పిలిచి విచారణ జరిపినట్టు భావిస్తూ వారు సి ఎం బొమ్మను దహనం చేయడం సరికాదు, టిఆర్ఎస్ నాయకులు అన్ని తెలుసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయాలి ప్రజల ముందు నేను హీరోనామైతామని చేయడం సరికాదు ప్రజలందరూ మోసాలను చూసి మిమ్ములను దూరం పెట్టారు దాన్ని మరిచి సిట్ విచారణకు సహకరించి మీరు ప్రభుత్వానికి సహకరించగలరు. గత ప్రభుత్వంలో మీరు కోరుట్ల ఎమ్మెల్యేగా గెలవడానికి మా నాయకుడైన జువ్వాడ నరసింహారావు మీద ఫోన్ టాపింగ్ చేయించి మీ నాయకుడి దొడ్డి తారక గెలిచారు అప్పుడు మీకు తెలియదా మీరు బుద్ధిగా మాట్లాడేది మంచోళ్ళని మిమ్మల్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.చట్టం ముందు అందరు సమానమే అని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు మాట్లాడారు ఆమె సోదరుడు కేటీఆర్ ప్రభుత్వంపై ఎగిరెగిరి పడుతున్నాడు మీ అందరిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ అధ్యక్షులు జలపతి రెడ్డి గారు, సర్పంచ్ లు,తెలు నరేష్, ఏలిటి వెంకటి రెడ్డి, డప్పుల పద్మా నరసయ్య, రోడ్ల రాజేశ్వరి రాజారెడ్డి, మల్లాపూర్ ఉపసర్పంచి గడ్డం సోమారెడ్డి, శ్రీనివాస నాయక్, నాగార్జున రెడ్డి,మాజీ సర్పంచ్ జలపతి సురేష్,కోటగిరి ఆనంద్ గౌడ్, షబ్బీర్, కదుర్గం రాజేందర్, సిరిపురం రవీందర్ ఓ ఎన్ఆర్, పెరుమల రాజేందర్,

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా చిల్లర పనులు మానుకోవాలి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్న విచారణను మీ కుట్టిల ప్రయత్నాలతో అడ్డుకోవాలని చూడద్దు అని హితో పలికారు గత మీ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒక్కో అరాచకం ఒక్కో అవినీతి బయటకి వస్తున్న కొద్ది మీలో భయం ఏర్పడి ఎలాగైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనానీ చేయాలని ఈ రకమైన చర్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఫోన్ టాపింగ్ తో ఎన్నో కుటుంబాల జీవితాల్లో చిచ్చులు పెట్టీ ఎందరో ఉన్నత వ్యక్తుల జీవితాలతో చెలగాటమాడిన మీరు మాట్లాడుతున్నారా వ్యాపారులను బెదిరించి పార్టీ ఫండ్ కింద డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? ప్రతిపక్ష నాయకుల ప్రతిపక్ష నాయకుల ఫోన్లు టాపింగ్ చేసి రహస్యాలను విన్నది నిజం కాదా? ఇట్లాంటి పనులన్నీ చేసి మళ్లీ ప్రజాప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారా సిగ్గు లేకుండా అని మండిపడ్డారు. ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలన్నీ గడపగడపకు చేరుస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ గాని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు అని అన్నారుఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు జిల్లా నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన రేవంత్

**గోదావరిఖని, జనంసాక్షి :**సోషల్ టాలెంట్ టెస్ట్‌లో లింగాపూర్లోని టీజీఎంఎస్ పాఠశాలలో రామగుండం కు చెందిన విద్యార్థి కొంతం రేవంత్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి (స్టేట్ లెవెల్) కు ఎంపిక కావడం అత్యంత గర్వకారణమని ప్రిన్సిపాల్ సదానందం తెలిపారు.ఘన విజయం విద్యార్థి కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఈ సందర్భంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని హృదయపూర్వకంగా అభినందించారు.



## ముగిసిన లక్ష్మీ నరసింహా స్వామి జాతర బ్రహ్మోత్సవాలు అలరించిన కుస్తీ పోటీలు



**ఎడపల్లి, ఫిబ్రవరి 2 ( జనంసాక్షి ) :** దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన జాన్కంపేట్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఈ మేరకు నేడు జాతర సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జాతరను పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రతీ ఒక్కరినీ అలరించాయి. జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుండి మల్లయోధులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, గ్రామ పెద్దలు విజయ్ కుమార్ గౌడ్, ఉప్పు సంతోష్, ఉప్పు సురేష్, మిద్దె చిన్నయ్య, గంగాధర్, కిషోర్, ఆకారం సాయిలు, లింగం, వరద గౌడ్ తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా బోధన్ జడ్జి శేషతల్ప సాయి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కమల, ఆలయ ఈవో గింజుపల్లి వేణు, రఘు, వేద పండితులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల గ్రామీణ భాగస్వామ్యం



**సదా శివనగర్ ఫిబ్రవరి 2( జనం సాక్షి)** సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్యం )పై అంచనా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని సామాజిక–ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి విలువైన సూచనలు, అభిప్రాయాలు సేకరించగా, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, సర్పంచ్, నల్లవెల్లి రాజశేఖర్ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొని విద్యార్థులకు సహకారం అందించారు. గ్రామీణ సమస్యలను అవగాహన చేసుకొని, పరిష్కార మార్గాలను గుర్తించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలిచింది.

# గంగాపురిలో కోతుల బీభత్సం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురిలో కోతులు బీభత్సాన్ని సృష్టించాయి గంగాపురి కి చెందిన ముగ్గురి వ్యక్తులపై కోతులు మూకుమ్మడి దాడి చేశాయి కోతుల దాడిలో గంగాపురి వాసులు తాటి రమేష్ గౌడ్. కోరా కొప్పుల సుధాకర్ గౌడ్ తాటి లక్ష్మణ్ గౌడ్, మంథని మునిసిపాలిటీలోని పద్మశాలి వీధిలో పినగాని సరోజన ల పై కోతులు మూకుమ్మడి దాడి చేశాయి. ఈ కోతుల బెడద రోజురోజుకీ మితిమీరి పోతున్నాయి ఎన్నిసార్లు ఎన్ని పేపర్లలో వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమని గంగాపురి గ్రామ ప్రజలు ఆక్రోసానికి గురవుతున్నారు. గంగాపురి గ్రామ ప్రజలు ఈ కోతులతో జాగ్రత్తగా ఉండాలని గాయపడిన వ్యక్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఈ కోతులను గ్రామాల నుండి అడవిలోకి పంపించాలని మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా ఉపాధి హామీ 20 వ వార్షికోత్సవ సంబరాలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 02,(జనం సాక్షి)** మహాత్మా గాంధీ ఉపాధి హామీ 20 వ వార్షికోత్సవ సందర్బంగా ఉపాధి హమి పని దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తెడ్డు రాజరెడ్డి,టి ఏ వినోద్, కార్యదర్శి మనోజ్, హెల్త్ ఆఫీసర్ రూపేష్, జీపీ సిబ్బంది రతన్, గంగాధర్, ఫ్ ఏ బాషా, ఉపాధిహమి కూలీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో ఎన్నికల ప్రచారం

- ○ కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి
- ○ మీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం
- ○ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ విజయరమణరావు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు, 29వ వార్డు మరియు 31వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు ముందుగా సాగర్ రోడ్డు కంచేర భావి వద్ద గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే విజయరమణ రావు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దొడ్డుపల్లి జగదీష్, 29వ వార్డు ఇల్లందుల రజనీ కృష్ణమూర్తి మరియు 31వ వార్డులో మంథని నర్సింగ్ ను ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచాక పెద్దపల్లి పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కళ నెరవేరుస్తున్నా మని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, సన్న వడ్ల బోనస్, రైతు రుణమాఫీ, 5 లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపుదల, రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్లీ ఎ మొహం పెట్టుకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు . అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం రోజున జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను

# పట్టుకున్న పెద్దపల్లి పోలీస్‌లు




**పెద్దపల్లి,ఫిబ్రవరి 02 (జనంసాక్షి) :** గంజాయి త్రాగడానికి, జల్సాలకు అలవాటుపడి నాగపూర్ రైల్వే స్టేషన్ వద్ద నుండి గంజాయి ఖరీదు చేసి దానిని ఇతరులకు ఎక్కువ ధరకు అమ్మడానికి ఆటోలో వెళ్తున్న కరీంనగర్ కు చెందిన ఖాజా బషిరుద్దిన్, మరియు షోయబ్ అక్తర్,అను ఇద్దరు వ్యక్తులను సోమవారం ఉదయం 11.30 గంటలకు పెద్దపల్లి కలేక్టరేట్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తూ పట్టుకోవడం జరిగిందని పెద్ద పల్లి టౌన్ పోలీసులు తెలిపారు .నిందితుల వద్ద నుండి సుమారు నలభై వేల రూపాయల విలువ గల 807.52 గ్రాముల ఎండు గంజాయిని మరియు బజాజ్ ఆటోను సీజ్ చేశారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ21 లక్షల 988



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** నీరుకుల్లా వేగురువల్లి సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం మొత్తం 21 లక్షల 988 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకర్ తెలిపారు. హుండీఆదాయం 12 లక్షల 7 వేల686, టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం మూడు లక్షల పదివేల 870, వేలం ద్వారా వచ్చిన ఆదాయం ఐదు లక్షల 88వేల 332, ఇతరముల ద్వారా వచ్చినవి2100, మొత్తం ఆదాయం 21 లక్షల988 కాగా, ఒక్క గ్రామ్ 700 మిశ్రమ బంగారం తో పాటు 375 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకర్,తెలిపారు.

## ఎస్టీలు కాకున్నా, ఎస్టి రిజర్వేషన్లు నామినేషన్లు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు ఎస్టి జనరల్ కావడంతో గతంలో ఎస్సీ రిజర్వేషన్లు లబ్ధి పొందిన చింతల రాజు ,తురాయి రూప,అనే వ్యక్తులు,ఎస్టి సర్టిఫికెట్ తీసుకొని నామినేషన్ దాఖలు చేశారని వారు ఎస్టీలు కాదని ఆరో పోస్ట్,జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే వీరి నామినేషన్లు రద్దు పరచాలని ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు బిజిలి సదయ్య జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సంపత్ మండల ఉపాధ్యక్షులు బిజిలి రాజయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి జయశంకర్ తదితరులు డిమాండ్ చేశారు.

# శంకరపట్నంలో సీఎం కప్ క్రీడా పోటీలు

○విశ్వవేదికలపై రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ○సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం ఫిబ్రవరి 02(జనంసాక్షి) :** ఒలంపిక్ లాంటి విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలంపిక్స్ లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడి పోతున్నారని, ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్ లో పతకాలను సాధించడమే లక్ష్యంగా ఆ దిశగా ముంద డుగు వేసిందన్నారు. అందు లో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటిని నెల కొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ లో దేశానికి అత్యుత్తమ క్రీడా కారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందిం చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దే శమని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాలసీ లో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశం తో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడు తున్నదని, అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొం దించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, శంకరపట్నం, తహశీల్దార్ సురేఖ, ఎంపిడీవో కృష్ణ ప్రసాద్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జంపయ్య, ఉపసర్పంచులు ఆకుబత్తిని విజయ్ కుమార్, గొట్టె మధు తోపాటు ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం చార్టెర్డ్ అకౌంటెంట్లు

### చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా బ్రాంచి అధ్యక్షులు రామిడి సంతోష్



**కరీంనగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) :** దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణ, చట్టబద్ధతను నిలబెట్టే కీలక వృత్తి చార్టెర్డ్ అకౌంటెంట్, పన్నుల నిర్వహణ, ఆడిట్ వ్యవస్థ, కార్పొరేట్ గవర్నెన్స్, బ్యాంకింగ్, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల్లో సిఎ లు దేశ అభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నారని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా బ్రాంచి అధ్యక్షులు రామిడి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామిడి సంతోష్ వారి టీంతో కలిసి మాట్లాడుతూ... ఈ వృత్తిని నియంత్రిస్తూ, నాణ్యమైన వృత్తిపరులను దేశానికి అందిస్తున్న సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అని, మారుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సిఎ ల పాత్ర మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో, నిరంతర శిక్షణ, ఆధునిక మౌలిక సదుపాయాల అవసరం పెరుగుతోందన్నారు. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీసు న్యూ ఢిల్లీ వారు కరీంనగర్ బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. నూతన భవనం ద్వారా సెమినార్ హాల్స్, ట్రైనింగ్, కాన్ఫరెన్స్ రూమ్స్, సిఎ విద్యార్థుల కోసం లైబ్రరీ, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం (ఈ నెల 04న) బుధవారం రోజు ఉదయం 6.00 గంటల నుండి పవర్ హౌస్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, కరీంనగర్‌లో నిర్వహించనున్నారు. ఈ నూతన భవనం పూర్తయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తోపాటు పరిసర జిల్లాలైన మంచిర్యాల్, ఆసిఫాబాద్, సిద్దిపేట నుంచి సిఎ విద్యార్థులు, వృత్తిపరులు లబ్ధి పొందనుండగా, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి ఇది ఒక కీలక కేంద్రంగా నిలవనుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ద్వారా శిక్షణ పొందిన చార్టెర్డ్ అకౌంటెంట్లు దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా పనిచేస్తూ చట్టబద్ధమైన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ బ్రాంచ్ పరిధిలో వేగంగా పెరుగుతున్న సిఎ లు, ఆర్టికల్ స్టూడెంట్స్, సిఎ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నూతన భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా బ్రాంచి నాయకులు బి.అజయ్ కుమార్, చరణ్ జోథ్ సింగు నంద, ప్రసన్న కుమార్, ముప్పాల శ్రీధర్, దాయనివాస్ శర్మ, రేవతి-రఘు నాథన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.